నటీనటులు :

శివాజి గణేశన్ ★ సావిత్రి ★ దేవిక

నగేష్ ★ K. B. సుందరమ్‌బాళ్

T. R. మహాలింగం ★ మనోరమ

ముత్తురామన్ ★ బాలయ్య

మొదలగువారు నటించిన గొప్ప తెలుగు చిత్రం.

★

నేపధ్య గాయకులు :

పి. సుశీల, పి. లీల, యస్. జానకి, జమదేవ్

పి. బి. శ్రీనివాస్, టి. యం. సౌందరరాజన్


బాలమురళీకృష్ణ, సిరికాళి గోవిందరాజన్.

విడుదల :

ఉషా ఫిలిమ్స్,

సికింద్రాబాదు.

రామకృష్ణా ప్రింటింగ్ వర్క్సు, విజయవాడ-3. (ఫో. 4062)



టెక్నీషియన్స్

★

కథ	:	ఎ. పి. నాగరాజన్
పాటలు, మాటలు	:	శ్రీ శ్రీ
సంగీతము	:	కె. వి. మహదేవన్
సంగీత అనుసరణ	:	టి. చలపతిరావు
కెమెరా	:	ప్రసాద్
ఎడిటింగ్	:	బి. గోపాలరావు
స్టిల్స్	:	నాగరాజరావు
ప్రొడక్షన్ నిర్వహణ	:	బి. వెంకటేశ్వరరావు
లేబరేటరి	:	జెమిని
పబ్లిసిటీ	:	గంగాధర్, రామదాస్
స్టుడియోస్	:	శారద, థామస్

దర్శకత్వం : ఎ. పి. నాగరాజన్

నిర్మాతలు :

G. S. A. సాంబశివరావు, P. L. గణపతిరావు B. A.

నిర్వహణ : పింజల

-: కథా సంగ్రహం :-

ఈశ్వరుని లీలా విలాసాలు అనంతం. ఇవి అనేక పురాణాలలో భాషలలో అనేక విధాలుగా వర్ణించబడినవి. వీటిలో, కొన్నిటిని వెండితెరమీద ప్రదర్శించే చలనచిత్రమే శివలీలలు.

కైలాసంలో పార్వతీ పరమేశ్వరులు కొలువుండగా నారదు డక్కడకు ఒక ఫలంతో వస్తాడు. ఆఫలం నాకంటే నాకు అని వినాయ కుడు, కుమారస్వామి ఇద్దరు అడుగుతారు. ఇద్దరిలోను ఎవరు ముందుగా, భూ ప్రదక్షిణము పూర్తిచేసి వస్తారో వారికే ఫలం అని ఈశ్వరుడు పరీక్ష పెట్టగా నెమలి వాహనంమీద కుమారస్వామి బయలుదేరి వెళ్ళుతాడు. వినాయకుడు మాత్రం "తల్లి దండ్రుల చుట్టూ ప్రదక్షిణంచేస్తే భూమిచుట్టూ తిరిగినట్లేకదా" అని నారదుని అడిగి అదేవిధంగా చేసి ఫలం గెల్చుకుంటాడు. భూ ప్రదక్షిణంచేసి మరలివచ్చిన కుమారస్వామికిది కోపకారణ మవుతుంది. తక్షణం అతడు కైలాసం వదలి వెళ్ళిపోతాడు. పార్వతి ఎంత బ్రతిమాలు కున్నా వినడు. కవయిత్రి అవ్వయ్యారు ప్రార్ధనలనుకూడా లక్ష్యపెట్టడు. "మళ్ళీ నీ తల్లి దండ్రుల సమక్షములోనే నిన్ను చూస్తాను అని అవ్వ య్యారు నిష్క్రమిస్తుంది.

సుబ్రహ్మణ్యస్వామి ఆగ్రహాన్ని ఉపసంహరింప జేయడానికి పార్వతి శివలీలలో ఒకొక్కకథనే కుమారునికి తెలుపుతుంది.

మొదటి కథ :

మధురాపురం రాజధానిగా పాండ్యరాజ్యాన్ని పరిపాలించె చంపక పాండ్య భూపతికి కవిత్వం అంటే ఎంతో ఇష్టం. ఒకనాడతడు తన పట్టమహిషితో విహరిస్తుండగా 'స్త్రీల సిరోజాలకు పరిమళం సహజధర్మమా, సంరక్షణధర్మమా" అనే సందేహము కలుగుతుంది. ఈ సందేహాన్ని తీర్చగల పద్యం వ్రాసిన కవికి వెయ్యి బంగారు కాసులు బహుమానమని రాజు ప్రకటిస్తాడు.

దారిద్ర్యంతో బాధపడుతున్న నంబి అనే కవి శివాలయంలో మధురమీనాక్షిని ప్రార్థిస్తాడు. అతనికి శివుడు ప్రత్యక్షమై ఒక పద్యం వ్రాసియిస్తాడు. ఆస్థానంలో నంబి ఆ పద్యం చదవగా రాజు సంతోషించి బహుమానం యివ్వబోతాడు. కాని ఆస్థానకవి నరకేసరి ఆ పద్యంలో తప్పుంది కాబట్టి బహుమతి యివ్వకూడదంటాడు. నంబిపోయి శివునితో మొరపెట్టుకుంటాడు. ఆస్థానంలో శివునికీ, నరకేసరికీ తీవ్రచర్చ జరుగుతుంది. "మూడుకన్నులవాడు వ్రాసినా దోషం దోషమే" అంటాడు నరకేసరి. ఆగ్రహంతో శివుడు మూడవ కన్ను తెరచి నరకేసరిని దగ్ధంచేస్తాడు. పాండ్యభూపతి ప్రార్థించగా పరమేశ్వరుడు శాంతించి నరకేసరిని తిరిగి బ్రతికిస్తాడు. నరకేసరి ప్రార్థన మేరకు నంబికి బంగారుకాసుల పారితోషికం లభిస్తుంది.

రెండవ కథ :

దక్షయజ్ఞం ఇది ఆంధ్రదేశంలోని ఆబాల గోపాలమూ ఎరిగినదే. అయితే దక్షిణాది పురాణాల ప్రకారం దక్షునివల్ల అవమానం పొందిన దాక్షాయణి శివునివద్దకు మరలివస్తుందనీ, ఆమెను శివుడే ఆగ్రహంతో నోరుతెరచి హాలాహలంతో దగ్ధంచేసి ప్రళయతాండవం చేస్తాడనీ, బ్రహ్మ విష్ణువుల ప్రార్థనవిని, శాంతించి, పార్వతికి మరల ప్రాణమొసగి తన శరీరంలో అర్ధభాగమిస్తాడనీ వర్ణించబడింది.

మూడవ కథ :

పార్వతీదేవి ఒకప్పుడు ఈశ్వరునివల్ల శాపంపొంది బెస్తపడుచుగా జన్మిస్తుంది. బెస్తవారిని బలితీసుకుంటున్న సొరచేపతో ఈశ్వరుడు పోరాడి దానిని చంపి, బెస్తపడుచును భార్యగా స్వీకరిస్తాడు. పార్వతీ పరమేశ్వరులుగా వారిద్దరూ బెస్తవారికి సాక్షాత్కరించి ఆశీర్వదిస్తారు. శాపవృత్తాంతము తెలిపి యీశ్వరుడు పార్వతితో అంతర్ధానమవుతాడు.

నాలుగవకథ :

హేమనాధుని గర్వభంగం. హేమనాధుడనే భాగవతుడు దేశదేశాలలో దిగ్విజయంచేసి మధురానగరానికి వస్తాడు. వరగుణ పాండ్యభూపతి ఆస్థానంలో తన సంగీతవిద్య ప్రదర్శించు తన్ను సంగీతంలో ఓడించగలవారెవ్వరైనా వున్నారా అని ప్రశ్నిస్తాడు. పాటపోటీలో తానోడిపోతే తన సర్వస్వం పాండ్యరాజ్యానికి సమర్పించి బానిసనవుతానని, తానేగెలిస్తే పాండ్యరాజ్యమే తనకుబానిస కావాలనీ అంటాడు. పాండ్యరాజు మరునాటివరకు గడువుకోరి మంత్రి సూచనపై ప్రాణభద్రుడను గాయకుని పోటీలో పాల్గొనవలసిందిగా ఆజ్ఞాపిస్తాడు. ప్రాణభద్రుడు భయపడిపోతాడు.

ఆరాత్రి శివుడు హేమనాధుని విడిదిముందు మారువేషంలో వచ్చి, చరా చరాలు స్తంభించిపోయేవిధంగా పాటపాడుతాడు. ఆశ్చర్యంతో హేమనాధుడు బయటికివచ్చి నీవెవరవని అడుగుతాడు. నేను ప్రాణభద్రునికి పనికిమాలిన శిష్యుడ్ని అని ఈశ్వరుడంటాడు. శిష్యుడే యింత గొప్పగా పాడితే గురువింకా ఎంత గొప్పగా పాడుతాడో అని బెదరిపోయి రాత్రికి రాత్రి హేమనాధుడు శిష్యబృందంతో వూరువిడిచి పారిపోతాడు. ప్రాణభద్రునికీ విషయము తెలిపి శివుడనుగ్రహిస్తాడు.

అనంతరం సంఘటనలను వెండితెరపై చూడవచ్చు.

పాటలు

పాట నెం. 1

రచన : శ్రీ శ్రీ   పాడినవారు : సుశీల

దేవా – మహాదేవా
శంభోమహాదేవా శంభోమహాదేవా
శంభోమహాదేవా శంభోమహాదేవా.
నమో నమశ్శివాయా
కైలాస నివాసాయా.
కృపామూర్తీ – మహేశా
నన్నేలగా – రావేల ?
ఓమ్ నమశ్శివాయ
ఓమ్ నమశ్శివాయ
ఓమ్ నమశ్శివాయ
ఈశా నమోస్తు
శ్రీకర నమోస్తు
హరహర నమోస్తు
శివదేవ నమోస్తు
అంగారనేత్ర అభవా నమోస్తు
మాయాప్రపంచ పరిపాలక నమోస్తు
ఈశా మహేశ్వర పరాత్పర నమోస్తు
ఆనందచిన్మయ విభో నమోస్తు.

పాట నెం. 2

రచన : శ్రీ శ్రీ   పాడినవారు : పి. లీల

పరమార్థమే – జ్ఞానపరమార్థమే
శివజ్ఞాన పరమార్థమే
స్మరియించి – నిను స్మరించు కొనియాడు
భువిలోని ప్రజలెల్ల "పరమార్థమే"

కనులందె నిలిచావయా – తండ్రి
కనులందె నిలిచావయా – ఆరు
కమలాల వెలిశావయా
కళలను వెలిగావయా - అన్ని
కళలను వెలిగావయా
గౌరీశు ఆశీస్సు నిరతమ్ము నిన్ను బ్రోవ
శివజ్ఞాన పరమార్థమే... ...
ఊరుంది పేరుంది గుణముంది. సుఖముంది
లోకమ్మె నీలోవుంది
నీలాలమేఘాల నిండారుకైలాసగిరినిన్ను రమ్మన్నది
నీయందు మనమున్న నీమాత నీతండ్రి నానందపరచవోయీ
ఓ శరవణభవ నేడు చూడవో
కవయిత్రి తపించు మొగమునీవే
ఆగ్రహాంవిడు లోకవిషయమే కనలేని శిశువునీవా
మార్చుకో మనం తెలుసుకో నిజం అలుకేల పలుకరాదా
జాలమిక చాలు ఈశునికచేర షణ్ముఖా కదలవయ్యా
ఏలుకొనవా మేలుకొనవా నన్ను దయచూడవయ్యా ॥

పాట నెం. 3

రచన : శ్రీ శ్రీ   పాడినవారు : జానకి, పి. బి. శ్రీనివాస్

ముదితమీద కోరికచే మురిపెములాడి – చేరి
మౌనముగా పలుకరించు గడుసరి గాలి ॥ముదిత॥
మా మధురావీధులలో వడివడిసాగి – ఈ
పాండ్యరాజ మందిరాన కదలెడు గాలి ॥ముదిత॥
నెరికురుల నీరాడి చెలి కనుల తారాడి
చెక్కిటనే ముద్దుపెట్టి చెదరెడు గాలి – వనిత
దేహమెల్ల పులకరించ కదలెడు గాలి
దేహమెల్ల పులకరించ కదలెడు గాలి ॥ముదిత॥

విభవాలా కోట యిదే – ప్రభువేలే మధుర యిదే
వీచెనిచట మనసు మనసు కలిపిన గాలి – అది
భామచెంత పొందు వింత వేడిమిగాలి
భామచెంత పొందు వింత వేడిమిగాలి ॥ముదిత॥
కన్నియల మేనియందే కదలివచ్చు వేళయందే
తెక్కుగ తారాడింది టక్కరి గాలి – వలపు
నిక్కువమని చాటింది నెచ్చెలి గాలి
నిక్కువమని చాటింది నెచ్చెలి గాలి
గారాల కౌగిటిలో కరగు సతీపతుల గనీ
వాటమైన బాటతెలిసి ప్రాకెడు గాలి ॥ముదిత॥

పాట నెం. 4

రచన : శ్రీ శ్రీ — పాడినవారు : సుశీల అండ్ కోరస్

ఏలో – ఏలేలో
గళ్ళచీర కట్టుకున్న కమ్మనిపిల్లా – నీ
కళ్ళయందే ప్రేమసుండి వున్నది – యిల్లా
నేస్తగాని ఊహలతో నిండినదానా – ఇంత
నిలువదేమే నీ మనసు చినదానా
వలలువిసిరి కదలిపోయి వెదకవేలనే – నేటి
వరదవచ్చి ముంచునని తలచవేలనే ॥ఏలేలో॥
కలిసినపుడు మనసుతెలిపి పలుకవేలనే – ఇపుడు
ప్రియుని పిలువులో సుఖమే తెలియవేలనే ॥గళ్ళచీర॥
నీ హృదయం కోరుకొనే అనుభవమేదే? మది
నిలకడగా ఎందుచేత నిలబడలేదే ॥ఏలేలో॥
ఒకరి ఒకరి అనుభవాల కలగలపాలి – నిన్ను
ఒకరువచ్చి అడుగునపుడు అవితెలపాలి ॥గళ్ళచీర॥

పాట నెం. 5

రచన : శ్రీ శ్రీ — పాడినవారు : బాలమురళీకృష్ణ

ఒకటైపోదమా – నేడొకటైపోదమా
నయమార నేడొకటైపోదమా
నాదమై గీతమై అదినయమార నేడొకటైపోదమా
మృదునాదమై సంగీతమై అదినయమార
నేడొకటైపోదమా
రాగమై, సుఖరాగమై, గానమై, దివ్యగానమై
అదియిలనేలు కళలందు సమభాగమై
నాదమై, గీతమై, అదినయమార
నేడొకటైపోదమా.
ఇది మురళి. ఇది వీణ.
ఇది మురళి. ఇది వీణ అనుకొందురు – నా
గీతాలనాలించి గళమందురు.
సంగీత సాహిత్య సమ్రాట్టుగా
నన్నంగీకరించాలి – జనులందరూ
సరియేరి నాతోడి స్వరవిద్యలో
నాతోడి స్వరవిద్యలో – నాతోడి … …
నేపాడంగ దర్బారేతలయూచదో
దర్బారెతలయూచదో
ఇంపారు మోహన సుధలీనగా మోహనసుధలీనగా –
మోహనం … …
కానడా – నాప్రజ్ఞ కానడా – ఇలదైవంనేనెరా.

పాట నెం. 6

రచన : శ్రీ శ్రీ — పాడినవారు : జయదేవ్

సాకీ : నిఖిలము నీలీల కరుణాలయా
ఈశా నిన్ను సదా నేనే పిలిచానయా దేవా

పాట : నిఖిలము నీలీల కరుణాలయా - నే
నిన్ను సదా తలచి పిలిచేనయా
నిఖిలము నీలీల కరుణాలయా
విడువకుమా మా పాండ్యజాతినిక - దేవా
విడువకు మా పాండ్యజాతినిక - గెలుపు
మనవారికే ఒసగవేలనయా
నిను మది ధ్యానించి పాడగనే - విజయం
ఇతరునికో -మధురా సభికునికో ॥నిఖిలము॥
మార్కండేయుని కాపాడలేదా ?
కన్నప్పకే నీవు కనులీయలేదా ?
పాదాల మనముంచి పలుమరు భక్తితో
ప్రార్థించు వేళలో వాదేల కృపలేద ॥నిఖిలము॥
తల్లికి నిందైతే తనయునిదే కదా
మధురకు నిందైతే నీదే కాదా
నారుకు నీరొసగి బ్రతికించు దేవా
ఊరును బలిచేయ న్యాయముకాదయా
న్యాయముకాదయా - న్యాయముకాదయా...

పాట నెం 7

రచన : శ్రీ శ్రీ పాడినవారు : సౌందరరాజన్

పాటను నేనే భావమునేనే
పాటను రుచిగా పాడవచ్చానే ॥పాటను॥
కోరినకళలో మోదముగూర్చి
గారడి వనితనం కనగోరివచ్చావో ॥పాటను॥
దివిలో, భువిలో గానమునేనే
ఏడుస్వరాల ఏలికనేనే
అణువూ మెరువు అన్నియునేనే
ఆగిననాతో ఆగును జగతి... ...

నే కదలిన కదులు నిఖిల భువనమే.
తెలియనివాడవు చాలునుగర్వం
నీలకంఠుడను పాడవచ్చితిని
పాడునోటినిక మూసివేయదగు ॥పాటను॥

పాట నెం. 8

రచన : శ్రీ శ్రీ పాడినవారు : పి. లీల

ఒకటైతివి రూపున రెండైతివి
పోలుపారు కాలముల మూడైతివి
నలువారు వేదాల నాలైతివి
నమశ్శివాయ యను ఐదైతివి
ఇంపైన రుచులందు ఆరైతివి
సొంపైన స్వరముల ఏడైతివి
సిద్ధులం దెనిమిదిగా నైతివి
చెన్నారు నవరస విజ్ఞానివి
ప్రజ్ఞానిధీ సకలవిద్యానిధీ
ప్రార్థించు వారలకు భాగ్యానివి
మూలానివే మూలపురుషుండవే
మునులందు మణులందు నిలిచినావే
భువనాల కాపాడు నవశక్తివే
శ్రీశ్రీని కాపాడు శివశక్తివే
ఆడది మగవాడు చరిసగముగా
అర్ధనారీశ్వరుడవై నావులే
గాలైతివే వెలుగైతివే
నీరైతివే అనలమైతివే
నిన్నగా నేడుగా అన్నికాలాలలో
జ్యోతిగా నిలిచినావే - సర్వలోకాల నిండినావే !

★